

ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
5★★★ జిల్లా వార్తలు
బుధవారం 10 ఏప్రిల్ 2024

రాజన్న క్షేత్రంలో
ఉగాది వేడుకలు
- స్వామివారలకు ప్రత్యేక పూజలు
హంస వాహనంపై
స్వామివారల విహారం
7



క్రోధి నామ సంవత్సరం..
శుభప్రదం

- జిల్లా వ్యాప్తంగా ఉగాది వేడుకలు
- ఇంటింటా సందడి
- ఉల్లాసంగా పంచాగ శ్రవణాలు



వేములవాడలో స్వామివారల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

సిరిసిల్ల, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): తెలుగు నూతన సంవత్సరాది క్రోధికి జిల్లా ప్రజలు మంగళవారం ఘనంగా స్వాగతం పలికారు. ఊరూరా ఉగాది వేడకలను వైభవంగా నిర్వహించారు. ఆలయాలను ప్రత్యేకంగా అలంక రించారు. ప్రతి ఇంటా మామిడి తోరణాలతో అలంకరించారు. ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. పిండి వంటలు ఘుమఘుమలాడాయి. ఆలయాల్లో భక్తులు దర్శనాలకు రావడంతో కిటకిటలాడాయి. జిల్లాలోని దేవాలయాల్లో పంచాంగ శ్రవణాలు నిర్వహించారు. వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రంలో ఉగాది పర్వదిన వేడుకలు వైభవంగా సాగాయి. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు స్వామివారలకు పత్యేక పూజలు చేశారు ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీస్వామివారి కళ్యాణ మంటపంలో పంచాంగ పూజ నిర్వహించి భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అనంతరం ఆలయ ఉప ప్రధాన అర్చకుడు చంద్రగిరి శరత్ శర్మ పంచాగం చదివి వినిపించారు. జిల్లా కేంద్రంలోని మార్కండేయ, లక్ష్మీవేంకటేశ్వర స్వామి, వాసవి కన్యకాపరమేశ్వరీ, హనుమాన్ దేవాలయాల్లో పంచాంగం వినిపించారు. పలు సంస్థల ఆధ్వర్యంలో కవి సమ్మేళనాలు నిర్వహించారు. సిరిసిల్ల మార్కండేయ దేవస్థానంలో క్రోధి నామ సంవత్సరంలో కలిగే ఫలితాలను పంచాంగ శ్రవణం ద్వారా వేద పండితులు వివరించారు. వేద పండితులు కోడూరి రామస్వామి, వడ్డెపల్లి నాగరాజు, హరీష్, విజయ్‌భాస్కర్, కోట లక్ష్మీనర్సయ్యలు రాశిఫలాలను వివరించారు. ఆదాయం, వ్యయం, రాజపూజ్యం, అవమానం ఫలాలకు సంబంధించినవి పంచాంగ శ్రవణం చేశారు. క్రోధి నామ సంవత్సరంలో మంచి ఫలితాలు ఉంటా యని, వర్షాలు సమృద్ధిగా పడుతాయని సిరిసిల్ల వస్త్రోత్పత్తి రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, సంక్షేమ పథ కాల ద్వారా లబ్ధిపొందుతారని తెలిపారు. పంచాంగ శ్రవణంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల బాలయ్య, పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, టెక్స్‌టైల్ కార్పొరేషన్‌మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, పాలిస్టర్ అసోసియేషన్‌అధ్యక్షుడు మండల సత్యం, పద్మశాలి యువజన సంఘంఅధ్యక్షుడు పూర్ణచందర్, కట్టెకోల లక్ష్మీనారాయణ, కోడం శ్రీనివాస్, అశోక్, యెల్లె లక్ష్మీనారాయణ, డాక్టర్ బాలయ్య, శ్రీనివాస్, తార, తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వేదపండితులు మాడంరాజు కృష్ణమాచార్యులు, సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో వేద పండితులు శివప్రసాద్ శర్మలు పంచాంగ శ్రవణం చేశారు. జిల్లా కేంద్రంలోని హనుమాన్, ఇతర దేవాలయాల్లో జరిగిన పంచాంగ శ్రవణాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు పాల్గొన్నారు.

● ఉగాది వేడుకల్లో ప్రభుత్వ విప్

వేములవాడ : క్రోధి నామసంవత్సర ఉగాది పర్వదిన వేడుకలకు వేములవాడ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. తొలుత తన క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకల్లో పాల్గొన్న ఆది శ్రీనివాస్ కార్యాలయ సిబ్బందితో కలిసి ఉగాది పచ్చడి తాగారు. అనంతరం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పాల్గొని క్రోధి నామ సంవత్సర పంచాంగాన్ని ఆలకించారు. ఉగాది సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరాన్ని అందరూ ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య జరుపుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే మన జీవితాలు కూడా షడ్రుచుల సంగమంగా మారాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. క్రోధి నామ సంవత్సరం మరింత శోభాయమానంగా విరాజిల్లాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించాలని, వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు పాడి పంటలతో ఆనందంగా వర్ధిల్లాలన్నారు. ఈ ఏడాదిలో అన్నింటా శుభం జరగాలని, కొత్త సంవత్సరం అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని రాజరాజేశ్వర స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపిన ఆది శ్రీనివాస్ నియోజకవర్గ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.



సిరిసిల్లలో పంచాంగం వింటున్న ప్రజలు



వాసవి కన్యకపరమేశ్వరీ ఆలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న శివప్రసాద్ శర్మ



రాజన్న ఆలయంలో పంచాంగం ఆలకిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

అంజన్న ఆలయంలో రైతుల పూజలు



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న రైతులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 9: సాగు చేసిన పంటలను కాపాడాలని ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో రైతులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వడగళ్ల వానలు కురవకుండా పంటలను రక్షించాలని అర్చకులు వేణుగోపాలచారి, శివశాస్త్రి ఆధ్వర్యంలో ముడుపు కట్టారు. ఏటా ఉగాది రోజున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ముడుపు కట్టడం ఆచారమన్నారు. మాజీ సర్పంచ్ నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ మహేందర్, రామాలయ కమిటీ చైర్మన్ సూర నర్సయ్య, నాయకులు నారాయణరెడ్డి, అంజాగౌడ్, మల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, హనుమండ్లు, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

పోటీ పరీక్షలపై నేడు అవగాహన సదస్సు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 9 : సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు పోటీ పరీక్షలపై అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ బుధవారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ కార్యదర్శి బుగ్గారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గ్రంథాలయంలో ఉదయం 10.30 గంటలకు అవగాహన సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గంభీరావుపేటలో ట్రాక్టర్ల ప్రదర్శన



ఆలయం చుట్టూ తిరుగుతున్న ట్రాక్టర్లు

గంభీరావుపేట, ఏప్రిల్ 9: గంభీరావుపేట మండల కేంద్రంలో ఉగాది సందర్భంగా ట్రాక్టర్ల ప్రదర్శన నిర్వహించారు. ఏటా పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు క్షేమంగా ఉండాలని సీతారామచంద్రమూర్తిని వేడుకుంటూ రామాలయం చుట్టూ ట్రాక్టర్ల ప్రదర్శన నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా అదే విదంగా ప్రదర్శన చేపట్టారు. అంతకుముందు రామాలయంలో పంచాంగ శ్రవణం చేశారు. అదిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

వైభవంగా
సుదర్శన చండీ చక్ర యజ్ఞం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 9: ఉగాది పండుగ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ శివారులోని ఓమౌజయాః ప్రజ్ఞాన క్షేత్రంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వయంభూః ఆదిపరబ్రహ్మ జైమహావిభోశ్రీ ఆధ్వర్యంలో సుదర్శన చండీ చక్ర యజ్ఞం 24 గంటల పాటు జరిపించారు. జిల్లాతో పాటు జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, కామారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్ పట్టణాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఈ నెల 10న పూర్ణాహుతి, స్వయంభూః ఆదిపరబ్రహ్మ జైమహావిభోశ్రీ ఆధ్యాత్మిక ప్రబోధనలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్

ఇల్లంతకుంట, ఏప్రిల్ 9: క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని జడ్పీవైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని జంగమరెడ్డి పల్లెలో కొనసాగుతున్న క్రికెట్ పోటీలు మంగళవారం ముగిసాయి. అనంతరం మాజీ సర్పంచ్ తూముకుంట శ్రీలతనరేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. క్రికెట్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ ఉందన్నారు. క్రీడాకారులకు సమాజంలో ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయన్నారు. పోటీలలో ప్రథమస్థానంలో జంగమరెడ్డిపల్లె, ద్వితీయస్థానంలో ఇల్లంతకుంట జట్లు నిలువగా విజేతలకు మాజీ సర్పంచ్ తూముకుంట శ్రీలతనరేందర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పండుగు రమేష్, మల్లమారి అనీల్, నాంపెల్లి శేఖర్, మల్లమారి అరుణ్, పారిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కుమ్మరవేని మహేష్, పారిపెల్లి కార్తీక్‌రెడ్డి, ఒల్లాల రాజు, పండుగు ప్రశాంత్, కుమ్మరవేని బాబు, పసుపునూటి అరవింద్ పాల్గొన్నారు.

నూతన సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి



పొలం దున్నుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఏప్రిల్ 9 : క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి రైతు మిత్రమండలి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉగాది వేడుకలకు హాజరయ్యారు. మత్తడి పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. సమీపంలోని పొలంలో ఎడ్లకు పూజలు నిర్వహించి పొలం దున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రోధి నామ సంవత్సరం సందర్భంగా రైతులు ఎడ్లకు ప్రత్యేకంగా అలంకరణ చేసి నాగండ్లను కట్టి పూజలు నిర్వహిస్తారని, వ్యవసాయ క్షేత్రాలను చదును చేస్తారని అన్నారు. కొంతకాలంగా ఆనవాయితీగా వస్తోందన్నారు. నూతన సంవత్సరంలో రైతులతో పాటు ప్రజలకు అంతా మంచి జరగాలని, వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి పాడిపంటలతో వర్ధిల్లాలని అన్నారు. తెలుగు సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆటంకాలు ఏర్పడకుండా చూడాలని రాజరాజేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు సమపాళ్లలో కొనసాగిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు పోతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, పుల్కం రాజు, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, తోట రాజు, చిలుక రమేష్, పంది, కదారి రాములు, మహాలక్ష్మి రైతు మిత్ర మండలి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానా భవనం ప్రారంభమెప్పుడో?



వల్లంపట్లలో నిర్మించిన పల్లె దవాఖానా భవనం

ఇల్లంతకుంట, ఏప్రిల్ 9: పల్లె దవాఖానా భవన నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో ప్రస్తుతం కొనసాగుతున్న భవనంలో సరైన వసతులు లేక ప్రజలు, సిబ్బంది ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. గ్రామీణులకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం పల్లెదవాఖానాలను ఏర్పాటు చేసింది. ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ప్రైవేట్ భవనంలో కొనసాగుతుండగా గత ప్రభుత్వం ఆరోగ్య ఉపకేంద్రం స్థానంలో పల్లె దవాఖానా ఏర్పాటు చేయాలని భావించింది. ఇందుకు రూ.20 లక్షలు కేటాయించింది. భవన నిర్మాణ సమయంలో కొన్ని వివాదాలు తలెత్తాయి. అనంతరం భవన నిర్మాణం పూర్తయి ఆరు నెలలు గడిచిపోతున్నా ప్రారంభోత్సవం మాత్రం చేయడం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న భవనంలో వసతులు లేవని, నూతన భవనాన్ని ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

బండి సంజయ్ దీక్ష వాయిదా



సిరిసిల్లలో మాట్లాడుతున్న నాగుల శ్రీనివాస్

వేములవాడ ఏప్రిల్ 9: నేత కార్మికులను ఆదుకోవాలని కోరుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్ కుమార్ చేపట్టిన నేతన్నకు భరోసా దీక్ష వాయిదా వేసినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేతన్నల డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం అంగీకరించిన నేపథ్యంలో దీక్ష వాయిదా వేశామని, బండి సంజయ్ చేసిన పోరాటం ఫలితంగానే ప్రభుత్వం దిగి వచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లోపు ప్రభుత్వమిచ్చిన హామీలను అమలు చేయాల్సి ఉంటుందని అన్నారు. లేని పక్షంలో మరో పోరాటానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

సిరిసిల్ల రూరల్: సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమల సంక్షోభంతో ఉపాధిని కోల్పోయిన నేతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిని కల్పించాలంటూ బుధవారం సిరిసిల్లలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ చేపట్టే నేతన్న భరోసా దీక్షను వాయిదా వేసినట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నేతన్నల ప్రధాన డిమండ్ బతుకమ్మ చీరలకు రావాల్సిన బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని, సంక్షోభంలో ఉన్న వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు కొత్త ఆర్డర్లు ఇస్తామని ప్రకటించిందని అన్నారు. ఈ నేపథ్యంలో దీక్షను వాయిదా వేశామన్నారు. భవిష్యత్‌లో నేతన్నలకు బీజేపీ వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శులు కైలాస్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేతన్నల పోరాటంతోనే దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం



సిరిసిల్లలో మాట్లాడుతున్న జేఏసీ సభ్యులు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 9 : సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో సంక్షోభాన్ని నివారించాలని 15 రోజులుగా నేతన్నలు చేస్తున్న పోరాటాలతోనే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చిందని, నేతన్నలకు ఉపాధిని కల్పిస్తామని హామీ ఇస్తే కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తన విజయంగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ కన్వీనర్‌లు మూషం రమేష్, పంతం రవి అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘం భవనంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నేతన్నల పోరాటాన్ని పార్టీలు స్వార్థ రాజకీయాలకు వాడుకోవద్దన్నారు. కార్మికుల ఉపాధి కోసం పోరాటాలు నిర్వహించి జేఏసీని ఏర్పాటు చేసి అనేక పోరాటాలు చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించిందన్నారు. అన్ని పథకాలను అమలు చేస్తామని జేఏసీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, కేకే మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. సిరిసిల్లలో బీజేపీ ఎంపీ బండి సంజయ్ దీక్ష చేస్తున్నట్లు ప్రకటించడంతోనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించిందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. నేతన్నలకు ఉన్న జాతీయ చేనేత బోర్డు, జాతీయ టెక్స్‌టైల్ బోర్డు, మహాత్మాగాంధీ బునకర్‌బీమాయోజన, ఐసీఐసీఐ లాంబార్డ్ ఆరోగ్య బీమా, హౌస్‌కం వర్క్‌షీట్ వంటి పథకాలను రద్దు చేసి వస్త్ర పరిశ్రమపై 12 శాతం జీఎస్టీని కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధించిందన్నారు. ఈ ఐదేళ్లలో వస్త్ర పరిశ్రమ, కార్మికుల సమస్యలపై మాట్లాలేదన్నారు. రెండు నెలలుగా నేతన్నలు చేస్తున్న పోరాటంలో ఎక్కడా కనిపించని బండి సంజయ్ ఎన్నికల్లో నేతన్నల ఓట్ల కోసం దీక్ష చేస్తానని ప్రకటించారే త్ప నేతన్నలపై ప్రేమతో కాదన్నారు. నిజంగా కార్మికులపై ప్రేమ ఉంటే 10 సంవత్సరాల క్రితం పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసిన ఈఎస్ఐ ఆసుపత్రిని ఎందుకు పూర్తి చేయడంలేదని దాని గురించి పార్లమెంట్‌లో ఎందుకు చర్చించలేదన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రి సిరిసిల్లలో ఉంటే లక్షలాది మంది బీడీ కార్మికులకు వైద్యం అందించేవాళ్లమన్నారు. సిరిసిల్ల జిల్లాలో ప్రజల సమస్యలను పట్టించుకోని బండి సంజయ్‌కి ఓట్లను అడిగే అర్హత లేదన్నారు. జేఏసీ సభ్యులు మండల సత్యం, వెల్దండి దేవదాస్, తాటిపాముల దామోదర్, కట్టెకోల లక్ష్మీనారాయణ, కోడం రమణ, ఫిస్క మధు, సిరిసిల్ల రవీందర్, యేల్దండి శంకర్, గోనే పర్శరాములు, సిరిమల్ల సత్యం, నక్క దేవదాస్, గుండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన చికెన్ ధర

● కిలో.. రూ.340



సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 9: సామాన్యుడికి అందుబాటులో ఉండే చికెన్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పదిహేను రోజులలో పెరిగిన చికెన్ ధరలతో సామాన్యులు చికెన్ సెంటర్లవైపు వెళ్లలేని పరిస్థితి. 15 రోజుల క్రితం దాదాపు కిలో చికెన్ ధర రూ.220 ఉండగా రోజు రోజు పెరుగుతూ మంగళవారానికి రూ.340(స్కిన్‌లెస్)కి చేరుకుంది. మరోవారం రోజుల్లో కిలో చికెన్ ధర రూ.400లకు కూడా పెరగవచ్చని చికెన్ సెంటర్ యజమానులు చెబుతున్నారు. ఇప్పటికే పెరిగిన మటన్ ధర రూ.800 ఉండడంతో అంత ధర పెట్టలేని పేదలు ఎక్కువ శాతం చికెన్ వైపే మొగ్గు చూపుతారు.

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.30,9.30
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
మేఘా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్ర పద్మావతి 70 - కాచిగూడ 9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15
అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్
కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
జెమిని 70ఎంఎం - మంచిర్యాల

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



SHIVA SAI FILMS 9030161717

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

GLOBAL CINEMAS RELEASE

GLOBAL CINEMAS RELEASE

ఆలయాల్లో ఘనంగా ఉగాది వేడుకలు



వేములవాడలో పంచాంగ శ్రవణం చేస్తున్న చంద్రగిరి శరత్‌శర్మ



వేములవాడలో హంస వాహనంపై విహరిస్తున్న స్వామి వారు



కొండగట్టులో పంచాంగ శ్రవణం

వేములవాడ, ఏప్రిల్ 9: వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో శ్రీ క్రోధి నామసంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు, వేదపండితులు ఉదయం శ్రీరాజరాజేశ్వరస్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వరీదేవీ అమ్మవారికి చతుష్షష్టి పూజలు, శ్రీలక్ష్మి గణపతిస్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీస్వామివారి కల్యాణ మంటపంలో పంచాంగ పూజ నిర్వహించి భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో భాగంగా శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగాన్ని ఆలయ ఉప ప్రధాన అర్చకుడు చంద్రగిరి శరతశర్మ పఠించారు. అనంతరం పంచాంగం ప్రతులను పట్టణ పుర ప్రముఖులకు, భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులను ఆలయ సూపరింటెండెంట్ బి తిరుపతిరావు సన్మానించారు.

శ్రీరామ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో శ్రీరామ నవరాత్రి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉగాది పర్వదినం నుంచి శ్రీరామనవమి వరకు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా తొలి రోజు ఉదయం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, వైష్ణవ అర్చకులు శ్రీసీతారామ చంద్రస్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభానికి ముందు ఆలయ అర్చకులకు వరుణి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 17వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగుతాయని, ఉత్సవాల చివరి రోజున శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహిస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఉగాది పర్వదినం సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని స్థానిక శాసనసభ్యుడు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తదితరులు దర్శించుకున్నారు.

హంస వాహనంపై స్వామివారల విహారం

ఉగాది పర్వదినం సందర్భంగా వేములవాడ క్షేత్రంలో శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామి, శ్రీలక్ష్మీ అనంతపద్మనాభ స్వామివారలు హంస వాహనంపై విహరించారు. శ్రీరాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానంలో ప్రారంభమైన శ్రీరామ నవరాత్రి ఉత్సవాల తొలిరోజు కార్యక్రమాలలో భాగంగా మంగళవారం రాత్రి శ్రీస్వామివారల ఉత్సవ విగ్రహాలను హంస వాహనంపై ఉంచి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ వీధుల మీదుగా శోభాయాత్ర నిర్వహించారు.

కొండగట్టులో పంచాంగ శ్రవణం

మల్యాల: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఉగాది సందర్భంగా బుధవారం శ్రీస్వామివారికి చందనలంకారం, అభిషేకాలను ఆలయ అర్చకులు, వేదపండితులు నిర్వహించారు. ఆలయ అధికారులు దేవస్థానం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించారు. వెంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, రుద్రాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక వేదికపై ఆలయ ప్రధానార్చకులు జితేంద్రప్రసాద్ పంచాంగ శ్రవణం చేయగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. అనంతరం నివేదన కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య, ఆలయ స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు, ఉపప్రధానార్చకులు చిరంజీవి, మారుతీ, ఆలయ పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాస్ శర్మ, రాజేశ్వర్‌రావు, సంపత్ ఆలయ అర్చకులు, ఆగమ పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

ధర్మపురిలో...

ధర్మపురి: ఉగాది పర్వదినం పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయం ఆవరణలో గల శేషప్ప కళా వేదికపై మంగళవారం సాయంత్రం నూతన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో మంగళ వాయిద్యాలు వెంట రాగా ఆలయం నుంచి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి (యోగ, ఉగ్ర)వారల ఉత్సవ మూర్తులను శేషప్ప కళా వేదికపై తీసుక వచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ జ్యోతిష్య పండితులు బుగ్గారపు రాజేంద్రప్రసాద్‌శర్మ నూతన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగం పఠించారు. జ్యోతిష్య పండితులు బుగ్గారపు రాజేంద్రప్రసాద్ శర్మను ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ జక్కు రవీందర్, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జక్కు పద్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉగాది పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంలోని శేషప్ప కళావేదికపై మంగళవారం రాత్రి ఐదుగురు పండిత, కళాకారులను ఆలయం పక్షాన ఘనంగా సత్కరించారు. కళాకారులు కొరిడె నరహరిశర్మ(పురాణం), కొరిడె శంకర్‌శర్మ (సంగీతం), గుండి రాంకుమార్ (సాహిత్యం), గోలి శ్రీలత (సాహిత్యం), బుగ్గారపు రాజేంద్రప్రసాద్‌శర్మ (పంచాగం)లను సత్కరించారు.



ధర్మపురిలో శేషప్ప కళావేదికపై స్వామి వారలకు పూజలు



ధర్మపురిలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

దుర్శేడ్ రైస్‌మిల్‌పై టాస్క్‌ఫోర్స్ దాడులు

● 405 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత, కేసు నమోదు

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 9 : పేదలకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా రైస్‌మిల్‌కు తరలించారనే సమాచారంతో కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం అర్థరాత్రి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. కరీంనగర్ రూరల్ పోలీసుల వివరాల ప్రకారం... కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలోని వెంకటేశ్వర మినీ రైస్‌మిల్‌లో సోమవారం అర్థరాత్రి టాస్క్‌ఫోర్స్, స్పెషల్‌బ్రాంచి, రూరల్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా 810 బస్తాలలో 405 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టుబడ్డాయి. ఈ బియ్యం కరీంనగర్ రూరల్ మండలం గోపాల్‌పూర్‌కు చెందిన రేషన్ డీలర్ బెజ్జంకి అంజయ్యవిగా వెల్లడైంది. సదరు రేషన్ డీలర్ గోదాం నుంచి వచ్చిన పీడీఎస్ బియ్యంను ఎక్కువ ధరకు విక్రంచేందుకు దుర్శేడ్ గ్రామంలోని వెంకటేశ్వర మినీ రైస్‌మిల్ యజమాని మొగసాల సంతోష్‌రెడ్డికి విక్రయించాడు. 810 బియ్యం బస్తాలను గోపాల్‌పూర్‌కు చెందిన టాటా ఇంట్రా ట్రాలీ ఆటో యజమాని, డ్రైవర్ అయిన ఊరడి మధు రైస్‌మిల్‌కు చేరవేశాడు. పీడీఎస్ బియ్యం అక్రమంగా రైస్‌మిల్‌కు విక్రయించిన గోపాల్‌పూర్ రేషన్ డీలర్ బెజ్జంకి అంజయ్య, రైస్‌మిల్ యజమాని మొగసాల సంతోష్‌రెడ్డి, ఆటో యజమాని, డ్రైవర్ ఊరడి మధులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. 810 బియ్యం రేషన్ బస్తాలు, ట్రాలీ ఆటోను సీజ్ చేశామని పోలీసులు తెలిపారు. ప్రభుత్వం నుంచి ధాన్యం సేకరించిన రైస్‌మిల్లర్లు కొందరు తిరిగి ఎఫ్‌సీఐకి కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) ఇవ్వలేదని, ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన సీఎంఆర్ కోసమే పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ చేసి ఇచ్చేందుకు ప్రయత్నంలో భాగంగా పీడీఎస్ రైస్‌ను అక్రమంగా రైస్‌మిల్‌కు తరలించారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీసులకు అందిన సమాచారంతో తనిఖీలు నిర్వహించారు.



రైస్‌మిల్‌లో పట్టుబడిన పీడీఎస్ బియ్యం

వర్కర్ టూ ఓనర్ పథకాన్ని కొనసాగించాలి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్, ఏప్రిల్ 9: నేతన్న కోసం వర్కర్ టూ ఓనర్ పథకాన్ని కొనసాగించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికుడిని ఆసామిని చేయాలనే సంకల్పంతో గత ప్రభుత్వం రూ.370 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన వర్కర్ టూ ఓనర్ పథకాన్ని కొనసాగించడంతోపాటు, సంక్షోభాన్ని నివారించాలన్నారు. నేతన్నల పోరాట ఫలితంగానే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవడానికి రాష్ట్రప్రభుత్వం ముందుకు రావడం సంతోషకరమన్నారు. నేతన్నలకు అండగా నిలిచిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలన్నారు. నాలుగు నెలలుగా వివిధ రూపాల్లో ఆందోళనలు, భిక్షాటన వంటి కార్యక్రమాల ద్వారా నేతన్నల దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన 270 కోట్ల రూపాయలను విడుదల చేయాలన్నారు. విద్యుత్ బిల్లులపై సబ్సిడీ, పది శాతం యార్న్ సబ్సిడీ వెంటనే అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతన్నలకు ఇచ్చిన హామీలన్నీ ఎన్నికల కోడ్ ముగిసేలోపు అమలు చేయాలన్నారు. చేనేత మిత్ర కింద ప్రతిమగ్గంపై పనిచేసే కార్మికుడికి నెలకు రెండు వేల రూపాయలు నూలు రాయితీ రెండు నెలలు మాత్రమే ఇచ్చి నిలిపివేశారన్నారు. బీమా పథకంలో చేరాలంటే గరిష్ట వయో పరిమితి 75 ఏళ్లకు పెంచాలని, దీంతో కార్మికులు మృతి చెందితే ఆ కుటుంబానికి ఐదు లక్షల ఆర్థిక సాయం అందుతుందన్నారు. ప్రతి సంవత్సరం 500 కోట్ల రూపాయల ఉత్పత్తులకు ఆర్డర్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఆధ్వర్యంలో దీక్షకు వెనుకాడమన్నారు.

పోతారంలో చోరీ

సారంగాపూర్, ఏప్రిల్ 9: మండలంలోని పోతారంలో తుంగూరు గ్రామానికి చెందిన ఉయ్యాల మల్లేష్ అనే వ్యక్తి ఆర్‌ఎంపీగా పనిచేస్తూ అక్కడే కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. తన స్వంత గ్రామంలో శుభకార్యం ఉండటంతో కుటుంబ సభ్యులతో కలిసి తుంగూరు వెళ్లాడు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాలో ఉన్న 9 గ్రాముల బంగారం, రెండు రింగులు, రూ.6 వేల నగదు ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం ఆర్‌ఎంపీ మల్లేష్ ఇంటికి వచ్చి చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో చేరుకుని తనిఖీలు చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గురుకుల పాఠశాలలో విద్యార్థులపై దాడి

● ఐదుగురికి గాయాలు
● తల్లిదండ్రుల ఆందోళన

రాయికల్, ఏప్రిల్ 9: రాయికల్ మండలం అల్లీపూర్ (సింగరావుపేట) గ్రామంలోని మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్లపై దాడి చేశారు. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. సోమవారం సాయంత్రం ఈ దాడి జరుగగా ఉగాది సెలవు రోజు కావడంతో తల్లిదండ్రులు పాఠశాలకు రావడంతో ఈ వ్యవహారం బయటపడింది. తమ పిల్లలపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులం ఎదుట జగిత్యాల-రాయికల్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. మంగళవారం ఉగాది కావడంతో ఒక ఉపాధ్యాయురాలికి పాఠశాల బాధ్యతలు అప్పజెప్పి ప్రిన్సిపాల్, ఇతర ఉపాధ్యాయులు సోమవారం సాయంత్రం వెళ్లిపోయారు. తొమ్మిది, ఏడో తరగతి విద్యార్థులకు లీడర్లుగా బాధ్యతలు అప్పజెప్పారు. వారు ఆరో తరగతి విద్యార్థులకు పనులు చెప్పడంతో వినకపోవడంతో వారిపై దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు విద్యార్థులు గాయపడ్డారు. ఈ విషయం ఎవరికైనా చెబితే మళ్లీ కొడతామని సీనియర్లు బెదిరించారు. మంగళవారం పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు విద్యార్థుల గాయాలను చూసి ఏమైందని అడిగే సరికి ఏడుస్తూ అన్ని విషయాలు చెప్పారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు ఫిర్యాదు చేసేందుకు కార్యాలయానికి వెళ్లగా అక్కడ ప్రిన్సిపాల్ కనిపించలేదు. ఉపాధ్యాయుల తీరును నిరసిస్తూ బాధిత విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ వెంకటరమణ గురుకలానికి వచ్చారు. రాయికల్ ఎస్సై అజయ్ తన సిబ్బందితో చేరుకుని తల్లిదండ్రులతో మాట్లాడి రాస్తారోకో విరమింపజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరమణ తల్లిదండ్రులతో మాట్లాడుతూ బుధవారం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తానని, దాడికి పాల్పడిన విద్యార్థులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



రాస్తారోకో చేస్తున్న తల్లిదండ్రులు

కొనసాగుతున్న రెండవ విడత జేఈఈ మెయిన్స్

తిమ్మాపూర్, ఏప్రిల్9: రెండవ విడత జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ మెయిన్స్)మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించగా కరీంనగర్ జిల్లా వ్యాప్తం గా మండలంలోని ఐయాన్ డిజిటల్ పరీక్ష కేంద్రంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన మొదటి సెషన్‌లో 678 మంది విద్యార్థులకు మంది 598 మంది విద్యార్థులు హాజరు కాగా 80మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు, మధ్యాహ్నం 3 నుంచి 6గంటల వరకు జరిగిన రెండవ సెషన్‌లో 624 మంది విద్యార్థులకు 557 మంది హాజరుకాగా 67 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాలేదని ఎన్‌టిఏ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ లలిత కుమారి తెలిపారు.



తిమ్మాపూర్ ఐయాన్ డిజిటల్ కేంద్రం వద్ద విద్యార్థులు

నేటి నుంచి ముంబై రైలు



కరీంనగర్ రూరల్, ఏప్రిల్9: మహారాష్ట్రలోని ముంబై, కరీంనగర్‌కు రైలును వారానికి ఒకరోజు నడిపించడానికి రైల్వే శాఖ నిర్ణయించిందని రైల్వేస్టేషన్ మేనేజర్ రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సెంట్రల్ రైల్వే ముంబైలోని సిఎస్‌ఎంటి (ఛత్రపతి శివాజి మహారాజ్ టెర్మినల్) నుంచి కరీంనగర్‌కు వీక్లీ ఎక్స్‌ప్రెస్ మంగళవారం ముంబైలో ప్రారంభమైంది. రైలు నెం.01067 ముంబై నుంచి కరీంనగర్‌కు, రైలు నెం.01068 కరీంనగర్ నుంచి ముంబైకు వెళ్తుందన్నారు. ముంబైలోని సిఎస్‌ఎంటి నుంచి ప్రతి మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు బయలు దేరి బుధవారం ఉదయం 8.30 నిమిషాలకు కరీంనగర్ చేరుకుంటుంది. కరీంనగర్ నుంచి ప్రతి బుధవారం రాత్రి 7.05 గంటలకు బయలు దేరి గురువారం మధ్యాహ్నం 1.40 గంటలకు ముంబై చేరుకుంటుంది. కరీంనగర్ నుంచి ముంబైకి రైలును నడిపించడం పట్ల కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ హర్షం ప్రకటించారు.

గల్లంతైన విదార్థి మృతదేహం లభ్యం



విజయ్‌కుమార్(ఫైల్)

హుజూరాబాద్‌రూరల్, ఏప్రిల్ 9: మండలంలోని కందుగుల గ్రామంలో సోమవారం మధ్యాహ్నం వ్యవసాయ బావిలో ఈతకు దిగి గల్లంతైన విద్యార్థి మృతదేహం మంగళవారం లభ్యమైంది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాదం రవికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వ్యవసాయం పనిచేస్తూ ఇద్దరు కుమారులను పోషిస్తున్నాడు. చిన్న కుమారుడు మాదం విజయ్‌కుమార్(21) హైద్రాబాద్‌లో బీటెక్ ఫైనలియర్ చదువుతున్నాడు. ఉగాది పండుగ కావడంతో సెలవు రోజు ఇంటికి వచ్చాడు. గ్రామంలోని తోటి స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని వ్యవసాయ బావిలోకి ఈత కొట్టేందుకు దిగాడు. ఈ క్రమంలోనే నీటిలో విజయ్‌కుమార్ మునిగిపోవడంతో వెంటనే స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గాలింపు చేపట్టారు. మోటార్ ద్వారా నీటిని తోడేసి గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని బయటికి తీయడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడు విజయ్‌కుమార్ అప్పుడప్పుడు స్పృహ కోల్పోయేవాడని, ఈ క్రమంలోనే ఈత కొడుతున్న సమయంలో స్పృహకోల్పోవడం మూలంగా మృతి చెంది ఉంటాడని తండ్రి పేర్కొంటున్నారు. మృతుడి తండ్రి మాదం రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

వృద్ధుడి ఆత్మహత్య

ఇల్లందకుంట, ఏప్రిల్ 9: మండలంలోని లక్ష్మాజిపల్లె గ్రామానికి చెందిన కొడూరి సమ్మయ్య (65) అనే వృద్ధుడు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మృతుడి భార్య ఇటీవల మృతి చెందింది. కాగా భార్య మృతి చెందడంతో బెంగతో తాగుడుకు బానిసై మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన ఇరుగు పొరుగు వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉండగా, వారు మందమర్రిలో ఉంటున్నారు. మృతుడి కుమారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హైదరాబాద్‌లో వివాహిత ఆత్మహత్య
- మల్యాలలో విషాదం

చందుర్తి, ఏప్రిల్ 9: హైదరాబాదులో ఓ వివాహిత ఉరివేసుకొని సోమవారం ఆత్మహత్యకు పాల్పడగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పండగ పూట విషాదం నింపింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చింతం రాజేశం-భూమక్క దంపతుల కుమార్తె చింతం మాధురి (21) వివాహం తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీకి చెందిన వేణుతో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరు ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నారు. మృతురాలికి సంవత్సరం పాప ఉంది. ఆత్మహత్య కారణాలు తెలియరాలేదు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

పెద్దపల్లి రూరల్ , ఏప్రిల్ 9: మండలంలోని భోజన్నపేట గ్రామానికి చెందిన కల్వల ప్రమోద్‌కుమార్ (23) చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ప్రమోద్ కుమార్ ఏప్రిల్ 6న రాత్రి సమయంలో ఇంటికి రాగా అతని తండ్రి తిరుపతి ఎందుకు ఆలస్యంగా వచ్చావని మందలించాడు. దీంతో మనస్థాపం చెందిన ప్రమోద్‌కుమార్ ఏప్రిల్ 7న ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్, అక్కడి నుంచి హైదరాబాద్ తరలించగా మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని తండ్రి కల్వల తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్‌ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

పాస్‌పోర్టు లేక.. ఇంటికి రాలేక..

● గల్ఫ్‌లో బల్వంతాపూర్ వాసి ఇబ్బందులు



శ్రీనివాస్‌గౌడ్

మల్యాల, ఏప్రిల్ 9: ఉపాధి కోసం దుబాయి వెళితే ఏజెంట్ మోసంతో ఓ యువకుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో యువకుడు పోస్ట్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. ఆ వీడియోలోని వివరాలు ఇలా ఉన్నాయి. మల్యాల మండలం బల్వంతాపూర్‌కు చెందిన శ్రీనివాస్‌గౌడ్ అనే యువకుడిని గత ఏడాది క్రితం సాగర్ అనే ఏజెంట్ దుబాయి పంపించాడు. అక్కడకు వెళ్లాక శ్రీనివాస్‌గౌడ్ పాస్‌పోర్టు ఇతర పత్రాలను పాకిస్తాన్‌కు చెందిన కొందరికి అప్పగించారని వాపోయాడు. అంతే కాకుండా నిత్యం తనను వాహనాల్లో తిప్పుతూ తనకు తెలియని పత్రాలపై సంతకాలు చేయిస్తున్నారని తనకు అక్కడి భాష రాక.. కనీసం సెల్‌ఫోన్ సౌకర్యం లేక ఇతరులకు చెప్పుకోలేక నరకయాతన అనుభవిస్తున్నానని పేర్కొన్నాడు. తనను ఇంటికి పంపించాలని కోరితే కేసులు పెడుతామని బెదిరిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. తనను ఇండియాకు రప్పించే ప్రయత్నాలు చేయాలని వీడియోలో వేడుకున్నాడు. ఇటీవల కొందరు వ్యక్తులు పలువురిని గల్ఫ్ తీసుకెళ్లి క్రెడిట్‌కార్డుతో, పాసుపోర్టు, బ్యాంకు ఖాతాలతో రుణాలు ఇప్పించడం జరుగుతుండగా శ్రీనివాస్‌గౌడ్ పాసుపోర్టుతో ఇతర వ్యక్తులు రుణాలు తీసుకోవడంతోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. పాసుపోర్టు కోసం ఇబ్బందులు పడుతూ దుబాయిలోని తెలుగువారిని, పలువురు సామాజిక కార్యకర్తలను తనను స్వదేశానికి పంపించడానికి కృషి చేయాలని శ్రీనివాస్ వేడుకుంటున్నాడు. కాగా అతన్ని స్వదేశానికి తెప్పించే ప్రయత్నాలను ఇక్కడ యువకుడి కుటుంబసభ్యులు మొదలుపెట్టారు.

ఘనంగా కాత్యాయనీ కల్యాణ వ్రతం



పెద్దమ్మ ఆలయంలో భక్తులు

మెట్‌పల్లి, ఏప్రిల్, 9: పట్టణంలోని బంగారు పెద్దమ్మ ఆలయంలో కాత్యాయనీ కల్యాణ వ్రతాన్ని నిర్వాహకులు ఘనంగా జరిపించారు. మంగళవారం ఉగాది పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో బంగారు తల్లి అమ్మవారికి, శ్రీవల్లిదేవి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు, లక్ష్మీదేవి పూజలు తదితర కార్యక్రమాలను ఆలయ పురోహితుడు మదన్‌శర్మ జరిపారు. అనంతరం ఉత్సవ మూర్తులతో భక్తులు పెద్దమ్మ ఆలయం చుట్టు ప్రదక్షనలు చేసి ఆయలంలో ఏర్పాటు చేయగా ఐశ్వర్య సిద్ది, సకల కార్యసిద్ది కోసం అపారమైన ధనలక్ష్మీ అమ్మవారికి పుష్పార్చనలతో అభిషేకాలు, పూజలు తదితర కార్యక్రమాలతో పాటు కుంకుమ పూజలు జరిపించారు. భక్తులచే కుజ దోష నివారణ కోసం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం భక్తులు ఆలయం సమీపంలోని గోశాలలో గోమాలతలకు మహిళలు, భక్తులు ఆహారం అందించి మొక్కులు చెల్లించుకున్నారు.

కన్నుల పండువగా ఆంజనేయస్వామి శోభాయాత్ర



శోభాయాత్ర నిర్వహిస్తున్న స్వాములు

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 9: ఉగాది పర్వదినం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆంజనేయస్వామి దీక్షాపరులు మంగళవారం రాత్రి స్వామివారి శోభాయాత్ర నిర్వహించారు. దీక్షాపరులు భక్తిశ్రద్ధలతో నృత్యాలు చేశారు. మహిళలు మంగళహారతులు సమర్పించారు.

మహిళలకు సన్మానం



మహిళలను సన్మానిస్తున్న రామకృష్ణ

వేములవాడ, ఏప్రిల్ 9 : శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా వేములవాడలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహిళలను సన్మానించారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఉగాది వేడుకలలో భాగంగా తొలుత పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉగాది పచ్చడి పంపిణీ అనంతరం ధార్మిక ప్రచారం చేస్తున్న మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బీజేపీ పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, రూరల్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, అర్బన్ మండల అధ్యక్షులు చింతపల్లి వేంకటేశ్వరరావు, సంటి అంజిబాబు, పిస్నంటి హనుమాండ్లు, ద్వారక శ్రీదేవి, రాధిక, నామాల శేఖర్, జవ్వాజి రాజశేఖర్, చందనం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలప్పుడే నేతన్నలపై ప్రేమ

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 9: ఎంపీగా గెలిచిన ఐదు సంవత్సరాల కాలంలో కనబడని సంజయ్‌కుమార్‌కు ఎన్నికల ముందు నేతన్నలు కనిపిస్తున్నారని బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు సుంకపాక మనోజ్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణం బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్లలో బండి సంజయ్‌కుమార్ చేపట్టేది చేనేత దీక్ష కాదని, దొంగ దీక్షని ఆరోపించారు. కేంద్రంలో సొంత ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి నయాపైసా తీసుకొచ్చి అభివృద్ధి చేయలేని అసమర్థ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అని విమర్శించారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మెడలు వంచి నిధులను తీసుకొచ్చారన్నారు. సమస్యలపై పోరాడే వ్యక్తి కావాలని, సమస్యలు చూసి పారిపోయే వ్యక్తి కరీంనగర్ ఎంపీగా ఉండకూడదని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను గెలిపించుకోవాలన్నారు. బీఆర్ఎస్ యూత్ నాయకులు వరుణ్‌కుమార్, షాద, మధు, అరవింద్, ప్రశాంత్, శరత్ పాల్గొన్నారు.

మానవ హక్కులను హరిస్తున్న మోదీ

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 9: ప్రధాని మోదీ పదేళ్లుగా మానవ హక్కులను హరిస్తున్నారని బీఎస్పీ మాజీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది పిట్టల భూమేష్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఎస్పీ నుంచి సిరిసిల్ల నియోజకవర్గం శాసన సభ అభ్యర్థిగా పోటీ చేసినట్లు చెప్పారు. బీఎస్పీ పరిణామాలతో పార్టీని వీడానన్నారు. సోమవారం సిరిసిల్ల పర్యటనకు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. వారి ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగానే మారుస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. నాయకులు మధూకర్, బొజ్జ నరేష్, సామల వెంకన్న పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

ముస్తాబాద్, ఏప్రిల్ 9: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను పార్లమెంటు ఎన్నికల్లోపు అమలు చేయాలని ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షుడు మెర్గు అంజాగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో బీజేపీ మరో పోరుకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఎంపీ బండి సంజయ్ దీక్ష వాయిదా పడిందని, దీనికి కారణం నేతన్నల డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించడమేనని అన్నారు. బండి సంజయ్ పోరాటం ఫలితంగానే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తిరుపతియాదవ్, బాధ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి చిత్రపటాల పంపిణీ

వీర్నపల్లి, ఏప్రిల్ 9:ఉగాది సందర్భంగా వీర్నపల్లి మండలం బంజేరులో ఇంటింటా అయోధ్య రాముడి చిత్ర పటాలను బీజేపీ జిల్లా దిశా కమిటీ సభ్యుడు బట్టు పీర్యా మంగళవారం పంపిణీ చేశారు. బీజేపీ హయాంలో అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించడం గొప్ప కార్యక్రమం అన్నారు. ప్రతీ ఇంటికి అయోధ్య రాముడి చిత్ర పటాలు అందించనున్నట్లు చెప్పారు.

సోషల్ సర్వీస్‌లో కొత్తపల్లివాసికి డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న గణేష్

గంభీరావుపేట, ఏప్రిల్ 9 : గంభీరావుపేట మండలం కొత్తపల్లికి చెందిన సామాజిక సేవాకర్త, శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గౌటే గణేష్‌కు హైదరాబాద్‌లో గాడ్ సన్ హోలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడమీ ఆధ్వర్యంలో సోషల్ సర్వీస్‌లో డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలు, పలు రంగాల్లో విశిష్ట సేవలు, కరోన సమయంలో ప్రజలకు సహాయ కార్యక్రమాలతో గణేష్ పలువురి మన్ననలు పొందారు. ఉత్తమ సేవా అవార్డులు, టెక్సాస్, అమెరికా డెస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ ద్వార గణేష్‌కు సోషల్ సర్వీస్ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ రెహమాన్, నేషనల్ కన్సుమర్ రైట్స్ కమీషన్ అడ్వైజర్ బోర్డు చైర్మెన్, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ నేషనల్ ప్రసన్నకుమార్, చైర్మన్ గాడ్ సన్ హోలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడమీ చైర్మన్ ఆర్చ్ బిషప్, డాక్టర్ వర ప్రసాద్, స్టీవెన్‌రాజ్, మరియకుమార్, ప్రియాంక, శ్రీనివాస్ ఉన్నారు.

నేడు జగిత్యాలకు మాజీ సీఎం కేసీఆర్ రాక

జగిత్యాల, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈనెల 10వ తేదీన జగిత్యాల జిల్లా కేంద్రానికి రానున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ తండ్రి, సీనియర్ అడ్వకేట్ మాకునూరి హనుమంతరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పట్టణంలోని విరూపాక్షి గార్డెన్‌లో జరుగనున్న స్వర్గ పాత్ర కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మాజీ సీఎం కేసీఆర్ జగిత్యాలకు వచ్చి హనుమంతరావుకు నివాళులు అర్పించనున్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.

ఊరూరా ఉగాది వేడుకలు

● క్రోధి నామ సంవత్సరాదికి స్వాగతం పలికిన జిల్లా ప్రజలు



పంచాంగ శ్రవణం చేస్తున్న పద్మబ్రాహ్మణులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 8: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు బొప్పాపూర్, గొల్లపల్లి, రాజన్నపేట, అల్మాస్‌పూర్, అక్కపల్లి, దుమాల, పదిర, రాగట్లపల్లి, బండలింగంపల్లి, నారాయణపూర్, కోరుట్లపేట, తదితర గ్రామాల్లో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఇంటి గుమ్మాలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పచ్చడి తాగి జీవితాల్లో ఉగాది ఉషస్సు నింపాలని వేడుకున్నారు. మండల కేంద్రంలోని జడ్పీటీసీ కార్యాలయంలో ఉగాది వేడుకలను నిర్వహించారు. సాయంత్రం దేవాలయాల్లో వేద పండితులు పంచాంగ శ్రవణం చేశారు. రాజకీయ నాయకులు, రైతులు, ప్రజలు, ఆసక్తిగా తిలకించారు. జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ రేణుక, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, తహసీల్దార్ రామచంద్రం, ఎంపీడీవో సత్తయ్య, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో..

సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల పట్టణం బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, యూత్ పట్టణ అధ్యక్షుడు సుంకపాక మనోజ్, నాయకులు అడ్డగట్ల మురళి, పోరండ్ల రమేష్, సామల శ్రీనివాస్, కత్తెర వరుణ్, జిందం ప్రశాంత్, పంగ మధు షాదాబ్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలో ఉగాది పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు. షడ్రుచుల సమ్మిళితమైన పచ్చడిని తయారు చేసి గ్రామాల్లోని కూడళ్లలో పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయాలలో పంచాంగ శ్రావణం చేశారు. క్రోధినామ సంవత్సరంలో తమ అదృష్టం ఎలా ఉందో తెలుసుకోవడానికి గ్రామస్థులు ఉత్సాహం కనబరిచారు. మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఫుట్కూరి వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్యయాదవ్, మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు ఏగుర్ల శ్రీనివాస్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని జడ్పీటీసీ గుగులోతు కళావతి, ఎంపీపీ మాలోతు భూల ఆకాంక్షించారు. వీర్నపల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని ఆలయాల్లో ఉగాది వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఉగాదీ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ముస్తాబాద్ శివ కేశవుల ఆలయ కమిటీ చైర్మన్ ఎలుసాని దేవయ్య ఆధ్వర్యంలో వేదపండితుల ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో పంచాగ శ్రవణ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులకు ఉగాది పచ్చడి, తీర్థ ప్రసాదాలను అందించారు. ఉగాది సందర్భంగా ఒగ్గు కథ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో వేద పండితులు హరీశ్‌పంతులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండలంలో ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లలో పచ్చని తోరణాలు, పూలతో అలంకరించారు. బంధు మిత్రులు, ఇరుగుపొరుగు వారు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలో మార్కేండయ దేవాలయంలో, ఇందిరమ్మ కాలనీలో పద్మశాలి సంఘం అధ్వర్యంలో పంచాంగం వినిపించారు.

చందుర్తి: చందుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చందుర్తి మహాలక్ష్మి ఆలయంలో అర్చకులు అయాచితుల పవన్‌శర్మ పంచాగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కోనరావుపేట మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ఉగాది సందర్భంగా తెలుగు నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం నుంచి క్రోధి నామ సంవత్సరం ప్రారంభం కావడంతో గ్రామాల్లోని ఆలయాల్లో పంచాంగం చదివి వినిపించారు.

రుద్రంగి: రుద్రంగి మండలంలో మార్కండేయస్వామి, ఆంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి, శంభులింగేశ్వరస్వామి ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. రుద్రంగి గ్రామంలోని మార్కండేయస్వామి ఆలయంలో భక్తులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. సాయంత్రం ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు పంచాంగ శ్రవణం చేశారు. జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ సర్పంచులు తర్రె ప్రభలత మనోహర్, అల్లూరి మానస, ఎర్రం గంగనర్సయ్య, చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కోమిరె శంకర్, గండి నారాయణ, మాడిశెట్టి ఆనందం, మాడిశెట్టి అభిలాష్, సూర యాదయ్య, పూదరి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



జడ్పీటీసీ కార్యాలయంలో...



సిరిసిల్ల బీఆర్ఎస్ కార్యాలయంలో..



సోమారంపేట గ్రామంలో...



పంచాంగ శ్రవణంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య



రుద్రంగిలోని హనుమాన్ ఆలయంలో పంచాంగ శ్రవణం



చందుర్తిలో ఉగాది వేడుకలు

పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి

కోనరావుపేట ఏప్రిల్ 9: పురాతన ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం బావుసాయి పేట గ్రామంలోని పుట్టల మల్లన్న కల్యాణ మహోత్సవానికి మంగళవారం హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన ఆలయాలను అభివృద్ధిలోకి తీసుకువస్తామన్నారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ ప్రజలకు క్రోధి నామ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కచ్చకాయల ఎల్లయ్య, చేపూరి గంగాధర్, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, నందు గౌడ్, తాళ్లపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మల్లన్నస్వామి కల్యాణ మహోత్సవంలో ఆది శ్రీనివాస్

13 నుంచి నిత్యాన్నదానం

కోనరావుపేట, ఏప్రిల్ 9 : కోనరావుపేట మండలంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 13 నుంచి వృద్ధులకు, సాధువులకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆలయ ద్వైవానందస్వామి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశీస్సులతో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని వృద్ధులు, సాధువులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

శంభులింగేశ్వరస్వామి ఆలయ కార్యవర్గం



రాజేందర్, భూమయ్య

రుద్రంగి, ఏప్రిల్ 9: రుద్రంగి మండలం మానాల గ్రామంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీని మంగళవారం మానాల గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్‌గా కొండ రాజేందర్, వైస్ చైర్మన్‌గా పిసరి చిన్న భూమయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ గోపిడి రవీందర్‌రెడ్డి, మాజి వైస్ ఎంపీపీ భాదనవేణి రాజరాం, గంగారెడ్డి, తూం జలపతి, జక్కు మోహన్, నాయిని రాజేశం, జక్కుల లక్ష్మీనారాయణ, అంజయ్య, జక్కు వంశి, లస్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆయా సంఘాల కార్యవర్గాల ఎన్నిక

రుద్రంగి, ఏప్రిల్ 9: రుద్రంగి మండల కేంద్రంలో పలు సంఘాల నూతన కార్యవర్గాలను మంగళవారం ఎన్నుకున్నారు. రుద్రంగి పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా భాసని ఓం ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా మంచే రమేష్, ఉపాధ్యక్షుడిగా పులి లక్ష్మీరాజం, కార్యదర్శిగా మంచే రమేష్, కోశాధికారిగా బాసని దయానందంను ఎన్నుకున్నారు. లక్ష్మీనరసింహస్వామి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా చెలుకల గంగాధర్, ఉపాధ్యక్షుడిగా ఎర్రం చిన్నరెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్, కోశాధికారిగా అకుల గంగాధర్, సహాయ కార్యదర్శి ఆకుల నరేష్‌ను ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం అధ్యక్షుడిగా రిక్కల జగన్, ఉపాధ్యక్షుడిగా పుటుకపు పెద్ద మహేష్, ప్రధాన కార్యదర్శిగా నాగులపెల్లి రవి, సలహాదారులు గంగాధర్ ఎన్నికయ్యారు.

సిరిసిల్లలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో ముస్లింలు

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 9: సిరిసిల్ల పట్టణం పత్తిపాక వీధిలోని మసీద్ లో మంగళవారం కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం లకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముందుగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్‌ను మసీద్ కమిటీ సభ్యులు సన్మానిం చారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖాజా, కౌన్సిలర్లు వేముల రవి, కుడికాల రవికుమార్, సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, నాయకులు వైద్య శివప్రసాద్, మజీద్ కమిటి అధ్యక్షుడు ఎండీ సలీం, మాజీ అధ్యక్షులు ఎస్‌కే యూసుఫ్, ముస్తాఫా, మసీద్ కమిటి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రమేష్, దేవ రెడ్డి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు

ఇల్లంతకుంట: రంజాన్ సందర్భంగా మండల కేంద్రంలోని ముస్లింలకు గంగాధర ఆలయ వ్యవస్థాపకుడు, పురోహితుడు మూగు నాగరాజుశర్మ మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల సారం ఒక్కటేనన్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా మేనిఫెస్టో

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 9: ఇటీవల విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో హిందూ వ్యతిరేకం అని బీజేపీ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొనడం హాస్యాస్పదమని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను రూపొందించిందని ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మంగళవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. విమర్శలు చేసే ముందు కిషన్ రెడ్డి నిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. కనీస మద్దతు ధరకు చట్ట బద్దత, ఉపాధి హామి కూలీలకు పని కల్పించే విధంగా చర్యలు చేపట్టడం, రిజర్వేషన్‌లో మార్పుల కోసం కులగణన చేపట్టడం హిందూ వ్యతిరేకమా అని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు కేవలం సమాజాన్ని కుల, మతాల పేరుతో చీల్చే విధంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో పాకిస్తాన్ మెడలు వంచడం దేశభక్తి కాదా అని నిలదీశారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగాలు అర్పించిన గొప్ప నాయకులు ఇందిరా, రాజీవ్ గాంధీ అని గుర్తుచేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ లాగా దేశంలో బీజేపీ చతికిలపడుతుందని ఇక ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమైందన్నారు. మోదీకి అదాని, అంబానీలు అండగా ఉంటే రాహుల్ గాంధీకి దేశ ప్రజలు అండగా నిలువబోతున్నారన్నారు. మోదీ పాలనలో ఉపాధి హామి పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి జాతర



పూజలు చేస్తున్న ఆది శ్రీనివాస్

కథలాపూర్, ఏప్రిల్ 9: మండలంలోని పెగ్గెర్లలో మంగళ వారం ఉగాది పర్వదినాన లక్ష్మీ నరసింహస్వామి జాతర ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారికి అభిషేకం, అలంకరణ, మండ పారాధన, స్వామివారి హోమం, కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. జాతరకు చుట్టు పక్కన గ్రామాలైన ఊట్‌పల్లి, కథలాపూర్, మెట్‌పల్లి మండలంలోని కోనరావుపేట, కొండ్రికర్ల, జగ్గాసాగర్ నుంచి జనాలు అధికసంఖ్యలో తరలివచ్చారు. జాతరకు వేముల వాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యేను స్థానికులు, కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో సన్మానించారు. అర్చకులు పంచాంగ శ్రవణం, రథోత్సవం నిర్వహించారు. భూషణరావుపేటలో లక్ష్మీనరసింహస్వామి జాతర నిర్వహించగా భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో చెదలు సత్యనారా యణ, మార్గం శ్రీనివాస్, పాల్తెపు గంగారాం, బచ్చు కిషన్, కాయితి నాగరాజు, అజీం, వాకిటి రాజరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎంపీ అభ్యర్థిపై అధిష్ఠానందే తుది నిర్ణయం

- మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్ 9: కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిపై అధిష్ఠానందే తుది నిర్ణయమని, ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా ఐకమత్యంగా పనిచేసి గెలిపించుకుంటామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం రాత్రి కరీంనగర్ వేంకటేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తుందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా మొదట్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పోటీ చేస్తారని అనుకున్నామని, ఆయన నిజామాబాద్‌కు వెళ్లిన కారణంగా ఎంపీ అభ్యర్థి ఎంపికలో కొంత జాప్యం జరిగిందన్నారు. మారుతున్న సమీకరణాలు, సామాజిక అంశాలన్ని పరిగణలోకి తీసుకుని త్వరలోనే అభ్యర్థిని అధిష్ఠానం ప్రకటించనున్నట్లు మంత్రి తెలిపారు. త్వరలోనే ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ ఏనాడూ ప్రజల సమస్యలు పట్టించుకోలేదని, ప్రజలను కలవలేదన్నారు. నేత కార్మికుల సమస్యలను ఏనాడు పట్టించుకోని బండి సంజయ్ ఇప్పుడు వారితో రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. గతంలో ఏనాడు సమస్యలు పట్టించుకోని సంజయ్ శవరాజకీయాలు చేస్తున్నాడన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్‌లకంటే 10 శాతం ఎక్కువగానే నేత కార్మికులకు పని కల్పించేలా వర్క్ ఆర్డర్ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 17 మంది ఎంపీలను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. బతుకమ్మ చీరల కంటే ఎక్కువ ఆదాయం వచ్చేలా నేతన్నలకు పని కల్పిస్తామన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఇప్పటి వరకు ఏ కార్యక్రమమైనా కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకుందన్నారు. చేనేతపై 12 శాతం జీఎస్టీ వేసిన చరిత్ర బీజేపీ దేనని, ఆ రోజే సిరిసిల్లకు బ్లాక్ డే అని చెప్పామన్నారు. సిరిసిల్లకు వచ్చిన టెక్స్‌టైల్ జోన్‌ను వరంగల్‌కు తీసుకువెళ్లారని మంత్రి విమర్శించారు. సిరిసి ల్లకు టెక్స్‌టైల్ జోన్‌ను తీసుకురావడంలో ఎంపీ బండి సంజయ్ విఫలమయ్యారని అన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్